KOWMUDI PICTURES
కౌముదీ పిక్చర్స్ రంగుల రాకెట్
రామబాణం
యం.యస్.రెడ్డి
వై. ఈశ్వరరెడ్డి

రామబాణం
పాత్రలు - పరిచయాలు

తల్లి బిడ్డను పుట్టకముందే ప్రేమిస్తుంది !
కడుపులోని బిడ్డ కాలితో తన్నినా....

చిరునవ్వుతో స్వీకరిస్తుందేకాని చీదరించుకోదు.
తల్లి ప్రేమంటే ఏమిటో తెలియకుండా పెరిగినవ్యక్తి ఒకరు....
తల్లి ప్రేమలో తడిసి ముద్దయినవ్యక్తి మరొకరు....
ఆ ఇద్దరూ ఉత్తర దక్షిణ ధృవాలు !

సున్నితంగా చెప్పాలంటే....
ఒకరు మల్లి ! మరొకరు ఉల్లి !

ఉన్నదున్నట్లు చెప్పాలంటే....
ఒకడు మానవుడు ! మరొకడు దానవుడు !

మానవుడు న్యాయంకోసం జీవిస్తాడు !
దానవుడు జీవించడంకోసం న్యాయాన్నే హతమారుస్తాడు !

ఈ రెండుపాత్రలూ ఎదురెదురుగా నిలిచి.
హోరాహోరీగా సాగించిన సంకులసమరమే
రామబాణం చిత్రానికి ఇతివృత్తం !

ఆ సంగ్రామంలో ఇరువైపులా విజృంభించి,
కదనరంగాన్ని కన్నుల పండువుగా మార్చి,
కథ సుఖాంతం చేసిన అతిరథ మహారథులే,
చిత్రంలోని మిగతా పాత్రలు.

వివరాలు తెరపైచూడండి !

తారాగణం

శోభన్‌బాబు	....	జయప్రద
కృష్ణంరాజు	....	లత
జగ్గయ్య	....	జమున
సత్యనారాయణ	....	జయమాలిని
ప్రభాకరరెడ్డి	....	శుభ
మోహన్‌బాబు	....	నాగేష్
రంగనాథ్	....	ఈశ్వరరావు
రాజనాల	....	సాక్షి రంగారావు
కె. వి. చలం	....	సి. హెచ్. కృష్ణమూర్తి

థమ్. చంద్రరాజు, కృష్ణకుమార్, రాజీ. జయవాణి, శ్యామల. జయవంత, చంద్రలేఖ, జయశీల, రాధ, సుధారాణి బేబి దుర్గ,

పంపిణీదారులు

ఆంధ్రా : విజయా పిక్చర్స్

నైజాం : శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్

సీడెడ్ : శ్రీ రమణా మూవీస్

మైసూర్ : ప్రసాద్ మూవీస్

* పాటలు *



పాట–1

రచన : మల్లెమాల

పాడినవారు : జానకి

పచ్చిమిరపకాయ బజ్జీలూ... బల్
పసందైన బుల్లి బుజ్జీలు...
కారంలో... అకారంలో... నా
బజ్జీలకు లేనేలేవు సమ ఉజ్జీలు ॥పచ్చి॥

మతిమరుపును పోగొడతాయి
అతి తెలివిని పుట్టిస్తాయి...
అజీర్తిరోగం వున్నవాళ్ళకి...
ఆకలి ఘాటు చూపిస్తాయి... ॥పచ్చి॥

ఈతకల్లా ఊరయ్యేనా...
ఇప్పసారా అప్పన్నైనా...
బ్రాందీ... విస్కీ... దొరలైనా... నా
బజ్జీలంటే పడిచస్తారు ॥పచ్చి॥



పాట-2

రచన : మల్లెమాల

పాడినవారు :

సుశీల, బాలసుబ్రహ్మణ్యం

సూరీడు యెదమీటినాడు... నా
సొగసంత రవళించె నేడు...
వెలుగుల వల విసిరేసి...
తొలి వలపులు కాజేశాడు...

సుమబాల కనుగీటగానే... ఈ
సూరీడు యెద మీటినాడు...
కను... సైగలు చెలి విసిరాకే...
తను... వెలుగుల వల విసిరాడు ॥సూరీడు॥

ఎండా వెన్నెల రెండూ కాని
ఏదో తీయని గిలిగింత
ఉండీ లేని బిడియంలోనే
ఊహలకందని పులకింత
ఆ... గిలిగింత... ఈ... పులకింత
కలిపికూడితే.. జగమంత ॥సూరీడు॥

అందీ అందని అందాలెన్నో
ముందుపోసినది ఈ ఉదయం
అంతేలేని ఆనందంలో
హరివిల్లైనది నా హృదయం ..
ఆ... హరివిల్లు... కురిసే జల్లు...
అనురాగానికి పుట్టిల్లు ॥సూరీడు॥



పాట–3

రచన : మల్లెమాల

పాడినవారు :

సుశీల, బాలసుబ్రహ్మణ్యం

తాకకుండా తనువు దోచిన
తాను వరసకు ఏమౌతాడు...?
తాళి కడతే మొగుడౌతాడు
తరిమికొడితే సగమౌతాడు...

మాటువేసి మనసుదోచిన
మగువ వరుసకు ఏమౌతుంది ?
తాళి కడితే ఆలౌతుంది
తరిమికొడితే తేలౌతుంది... ॥తాక॥

కళ్ళతోనే గాలంవేసి ఒళ్ళుమొత్తం గాయం చేసి
ప్రేమగంధం పెదవికి రాశాడు... తన
పిచ్చినాలో రెచ్చగొట్టాడు... ॥తాక॥

చిలిపి తలపుల తలుపులు తీసి సిగ్గులన్నీ అవల తోసి
పంటినొక్కులు నాపై రువ్వింది.అహ.
పడకటింటికి కాలు దువ్వింది... ॥మాటు॥

పాట-4

రచన : మల్లెమాల

పాడినవారు :

బాలసుబ్రహ్మణ్యం,
జేసుదాస్



అమ్మ... ప్రేమకు మారుపేరు...
అమ్మ మనసు పూలతేరు... ఆ
తేరునీడా సోకగానే
నూరు జన్మల సేదదీరు... ॥అమ్మ॥

మండు వేసవిలో ముంగిట వెలసిన
మంచుకొండ మా అమ్మ
పవలూ రేయీ ఆరక వెలిగే
పరంజ్యోతి మా అమ్మ...
ఆలనకైనా... పాలనకైనా
ఆదిదేవత మా అమ్మ... ॥అమ్మ॥

జన్మ జన్మలా పున్నెమువలన... నీ
కమ్మని కడుపున పుట్టాను...
మళ్ళీ జన్మలు ఎన్నున్నా... నా
తల్లివి నీవే అంటాను...
కలలోనైనా... మెలకువనైనా
నీ దీవెనలే కోరుకుంటాను... ॥అమ్మ॥



పాట—5

రచన : మల్లెమాల

పాడినవారు :

బాలసుబ్రహ్మణ్యం.

రామకృష్ణ

నా మాటా రామబాణం న్యాయం నా ఆరవ ప్రాణం
అతి చౌకగ లోకజ్ఞానం అందించడమే నా ధ్యేయం

నా మాటా మన్మథ బాణం నా పత్రిక ప్రేమ పురాణం
ఉచితంగా సెక్స్ జ్ఞానం రుచి చూపడమే నా ధ్యేయం

చక్కెర బొమ్మకు మీసాలొస్తే చక్కని కాలక్షేపం...
రాతిరి పూటా రాణీ పేటా రసికుల పాలిటి స్వర్గం ...
కాలే కడుపుకు మండే గంజి కమ్మని అమృతపానం .. ॥నా మాట॥

మంచిని పెంచి మనోవికాసం కలిగించేవి బుక్స్...
మంచం పట్టిన మనిషిని సైతం కదిలించేది సెక్స్...

నీతి రీతి లేని పత్రికలు జాతిని పతనం చేస్తాయి
తాతలనాటి పుస్తకాలు తలగడకే పనికొస్తాయి...

నా మాట మన్మథ బాణం నా పత్రిక ప్రేమపురాణం
నా మాట రామబాణం న్యాయం నా ఆరవ ప్రాణం



పాట-6

రచన : మల్లెమాల

పాడినవారు :

జానకి, బాలసుబ్రహ్మణ్యం

వయసు మళ్ళిన అందగాడా
వచ్చాను సందకాడా...
అర్ధరాతిరౌతుంది. ఆరాటం పెరుగుతూంది
ఆగలేను అందుకోరా... ॥వయసు॥

సిగపూలూ వాడలేదు
అప్పుడే...
చెక్కిళ్లైనా కందలేదు
ఇంతలోనే...
ఎంతసేపని ఎదురుచూసేది ?
నా కోసమేనా ?
ఎప్పుడింకా మోజుతీరేది—?
అరిసీ ॥అర్ధ॥

ఏయ్ పిల్లా—

ఊఁ— —

ఇదుగో— రా— దగ్గరికి రా—

ఊఁ— హూ—

హ— పట్టుకోలే ననుకున్నావా ?

ఏయ్—

ఏమిటి ? చక్కిలి గిలా ?

మరుమల్లెల పక్కేశాను

బలే పనిచేశావ్—

మంచి గంధం తీసుంచాను

ఆహా—

ఇంతకన్నా ఏమి చేసేది ?

బోలెడున్నాయ్—

అంత సూటిగ ఎలా చెప్పేది ?

నే చెప్తాగా— ॥అద్ద॥

వగలమారీ కుర్రది

వయసుమళ్ళ నే నున్నాన

చూడు చూడు నావంక

సోకు తగ్గలేదింక

రంగేళి రామ చిలకా—నిన్ను

వదల్లేను చచ్చేదాకా

నిన్ను వదల్లేను చచ్చేదాకా—॥

రచన : పద్యం-1 పాడినవారు :

పోతన సుశీల

అన్నతలంపు తానెరిగి, అన్నవ నీరజగంధి
లోన ఆపన్నతనొంది అప్పుడగు బ్రాహ్మణునొక్కని జేరి
గర్వసంభన్నుడు రుక్మి నేడు నను చైద్యున కిచ్చెదనంచు
నున్నవాడెన్ని విధంబులన్ చని బుధేశ్వర చక్రికి విన్నవించవే॥

రచన : పద్యం-2 పాడినవారు :

పోతన బాలసుబ్రహ్మణ్యం



వచ్చెద విదర్భ భూమికి

చొచ్చెద భీష్మకుని పురము సురుచిరలీలన్

తెచ్చెద బాలన్ ప్రేమ్మిడి

వ్రచ్చెద నడ్డంబు రిపులువచ్చిన పోరన్ ॥

రచన : పద్యం-3 పాడినవారు :

పోతన జానకి

మెచ్చె భవద్గుణోన్నతికి
అమేయ ధనావళులిచ్చెనాకు
తావచ్చె సుదర్శనాయుధుడు
వాడె సురాసురులెల్ల అడ్డమైవచ్చిననైన
రాక్షస వివాహమునన్ కొనిపోవునిన్ను
నీ సచ్చరితంబు భాగ్యమును
సర్వము నేడు ఫలించె కన్యకా।



పద్యం-4

రచన : పోతన

పాడినవారు :

మాధవపెద్ది

బల్లిదు నన్ను భీష్మజనపాలకుమారుని చిన్నజేసి
నా చెల్లెలు రుక్మిణిం గొనుచు చిక్కక నిక్కపుబంటువోలె
ఈ గొల్లడు పోయెడిన్ రథము కూడగ దోలుము
తేజితోల్ల సద్భల్ల పరంపరన్ మదము బాపెద చూపెద నా ప్రతాపమున్

పద్యం-5

రచన : మల్లెమాల

పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం

పావనమైన మా ప్రణయ బంధ మెరింగియు స్వార్థబుద్ధితో
తీవను మావినుండి విడదీయ దలంచిన దుర్మదాంధ—
నీ కావరమింక సైచుటన కాలభుజంగిని ప్రోత్సహించుటే—
కావున— నీ శిరంబిపుడే ఖండన చేసెద చక్రధారలన్!!



పద్యం-6

రచన : పోతన

పాడినవారు : సుశీ

నిన్ను ఈశ్వర దేవదేవుని నిర్ణయింపగలేక
ఓ సన్నుతామర కీర్తిశోభిత సర్వలోక శరణ్య—
మా అన్న యీతడు నేడు చేసె మహాపరాధము నీయెడన్
నన్ను మన్ననచేసి కావు మనాథనాథ దయానిధీ !!

సాంకేతిక నిపుణులు

కథ	:	భీశెట్టి, జయంపు కృష్ణ
చిత్రానువాదము, మాటలు, పాటలు		మల్లెమాల
సంగీతం	:	సత్యం
నేపథ్యగానం	:	సుశీల, బాలసుబ్రహ్మణ్యం, జానకి, మాధవపెద్ది, జేసుదాస్, రామకృష్ణ
ఛాయాగ్రహణం	:	పి. యస్. ప్రకాష్
కళ	:	బి. చలం
కూర్పు	:	మార్తాండ్
నృత్యములు	:	హీరాలాల్, చిన్ని, తార
దుస్తులు	:	కృష్ణ
అలంకరణ	:	టి. యస్. నారాయణ
స్టిల్స్	:	శ్యామలరావు
ప్రెస్‌రిలేషన్స్	:	శ్రీకృష్ణ
పబ్లిసిటి	:	గంగాధర్
ప్రెస్‌పబ్లిసిటి	:	విజయా పబ్లిసిటీస్, విజయవాడ
శబ్దగ్రహణం	:	యస్. పి. రామనాథన్
నిర్మాణ నిర్వహణ	:	జి. కృష్ణమూర్తి, బి జి. నాయుడు
సహదర్శకుడు	:	సి. యస్. రెడ్డి
సహకారదర్శకుడు	:	ఆంజనేయులు
సహాయదర్శకుడు	:	సురేష్‌కుమార్
స్టూడియోస్	:	వాహిని, ప్రసాద్, ఏ. వి. యం.
ప్రాసెసింగ్	:	ప్రసాద్ ఫిలిం లాబొరేటరీ

శ్రీ గాయత్రి ప్రెస్, విజయవాడ-11


కౌముదీ పిక్చర్స్ రంగులరాకెట్